


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com





నిజామాబాద్
కామారెడ్డి
మంగళవారం 27 జనవరి 2026 9 పేజీలు


# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి/సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,

జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రాలలో కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

(వివరాలు లోపలి పేజీల్లో)




## ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన

# అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నగరంలోని 34 వ డివిజన్ పరిధిలోని మిర్చి కంపౌండ్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి యువ నాయకుడు బంటు ప్రవీణ్ కుమార్( పండు) ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని అర్బన్ శాసనసభ్యులు



ధన్పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం రోజున తమ బిజెపి నాయకుడు పేద ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి హెల్త్ క్యాంప్ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇలాంటి యువకులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. పేద, మధ్య తరగతి వారికి ప్రధానంగా కావాల్సింది విద్య, వైద్యమేనని తర్వాత (ఆవాస్) ఒక గృహాన్ని నిర్మించుకోవడం చిరకాల స్వప్నమని, వీటిని నిర్వర్తించి పేదలకు సమకూర్చాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించాక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని అక్కడ చాలా దారుణమైన పరిస్థితులు చూశానని ఎమ్మెల్యే గారు అన్నారు. తెలంగాణలో గాంధీ, ఉస్మానియా, ఆస్పత్రుల తర్వాత అత్యధిక ఓపి పేషెంట్లు నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని, కేవలం జిల్లా వాసులే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి కూడా వైద్యం కోసం పెద్ద ఎత్తున పేషెంట్లు వస్తారని ఎమ్మెల్యే గారు అన్నారు. కానీ ఇంత పెద్ద ప్రభుత్వ ఆసుపత్రిలో సరిపడా ఆరోగ్యపరమైన మిషిన్లు లేకపోవడం, అన్ని రకాల వైద్యులు అందుబాటులో ఉండకపోవడం (మిగతా 2లో)

## ఫర్నిచర్ దించే క్రమంలో

# గురుకుల విద్యార్థిని దుర్మరణం

- విద్యార్థిని మృతి తీవ్రంగా కలచివేసింది
- తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

సూర్య బాన్సువాడ రూరల్



బాన్సువాడ మండలం బోర్లం క్యాంపులోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం రాత్రి తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఇంచార్జ్ ప్రిన్సిపల్ సునీత ఇంట్లో ఆదివారం ఫంక్షన్ ఉండడంతో గురుకులంలో ఉన్న ఫర్నిచర్ ను ఆమె ఇంటికి తీసుకు వెళ్లారు. రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆటోలో ఫర్నిచర్ను గురుకులానికి తీసుకెళ్లారు. కుర్చీలను విద్యార్థులు ,సిబ్బంది కిందికి దించుతుండగా 8వ తరగతి చదు వుతున్న మద్నూర్ మండలం కొడిచిర గ్రామానికి చెందిన విద్యార్థిని సంగీత ప్రమాద వశాత్తూ ఆటోలోంచి పడి తీవ్రంగా (మిగతా 2లో)

# ప్రగతి పథంలో కామారెడ్డి జిల్లా ముందంజ

## - జిల్లాలో పర్యాటక శోభ - ప్రజలకు చేరువవుతున్న ప్రభుత్వ పథకాలు

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆదనపు కలెక్టర్ - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి,**
కామారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అంతకుముందు జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో కలిసి స్వీకరించారు. అనంతరం శకటాల ప్రదర్శన వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ప్రజలకు చేరువ అవుతున్నాయని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రజాపాలనను కొనసాగిస్తుందన్నారు. జిల్లాలో గత వాన కాలంలో పండించిన వరి ధాన్యం 4, 57,101 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేసి 1,092 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. జిల్లాలో 1,98,159 మంది రైతులు రైతు బీమాకు అరవత కలిగి గత సంవత్సరం రైతు బీమా ఉన్న 554 రైతులు చనిపోయారని వారి కుటుంబాలకు 5 లక్షల చొప్పున రూ.27.70 కోట్లు వారి ఖాతాల్లోబీమా డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2,07,423 మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు.
రూ.100.41 కోట్లు బోనస్ డబ్బులను రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. జిల్లాలో మార్క్ పెడ్ ఆధ్వర్యంలో 21 మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు4,23,247 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నలను కొనుగోలు చేసి రూ.32.98 కోట్లు జమ చేయడం జరిగిందన్నారు.
సోయాబిన్ 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి 61,870 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు.13,062 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసి సి సి ఐ కి విక్రయించడం జరిగిందన్నారు. మహాలక్ష్మి పథకం, గ్యాస్ సిలిండర్లకు 500 బోనస్, నిరుపేదలకు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిర్మింప చేస్తున్నామని తెలిపారు. ఎన్నో పథకాలు ప్రజలకు ప్రజా ప్రభుత్వం ద్వారా చేరువ అవుతున్నాయన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన అధికారులకు ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఇందిరా గాంధీ స్టేడియంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ మధు మోహన్, ఎస్పి రాజేష్ చంద్ర, అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, జెడ్పి సీఈవో చందర్ నాయక్, ఆర్డిఓ వీణ, వివిధ శాఖల జిల్లా అధికారులు రాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**
భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, పుర ప్రముఖులకు కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ, అటవీ, డెయిరీ, పశువైద్య, విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమం, నీటి పారుదల, మిషన్ భగీరథ, ఫిషరీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును చాటుతూ వ్యవసాయం, హౌసింగ్, డీఆర్డీఏ, ట్రాన్స్ కో, పౌర సరఫరాలు, వైద్యారోగ్య, రాజీవ్ ఆరోగ్యశ్రీ,, 108, 102 అంబులెన్స్ లు, మొబైల్ ఫోరెన్సిక్ వ్యాన్, హెచ్ ఐ వీ ఎయిడ్స్ తదితర శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది.

### - ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు...

రిపబ్లిక్ డే వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. విస్డమ్ హైస్కూల్ విద్యార్థులు తల్లీ భారతి వందనం గేయంపై, వసుధ హైస్కూల్ చిన్నారులు శంభాజీ మహారాజ్ శౌర్య పరాక్రమం గురించి, విజయ్ హైస్కూల్ పాఠశాలకు చెందిన బాలబాలికలు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాల్సిన ప్రాముఖ్యత గురించి చూడచక్కని నృత్య రీతులను అలవోకగా ప్రదర్శిస్తూ ఔరా అనిపించారు. డిచ్



పల్లి మానవతా సదన్ విద్యార్థిని విద్యార్థులు ఒకే శృతిలో డప్పు వాయిస్తూ తమ కళా నైపుణ్యాన్ని చాటారు. బాలబాలికలు అందరూ ఏకరూప దుస్తులు ధరించి తమ అభినయంతో అలరింపజేశారు. జాతీయ సమైక్యతా భావం పెంపొందేలా దేశభక్తి గేయాలు ఆలపిస్తూ నృత్య ప్రదర్శనలతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా చిన్నారులను కలెక్టర్, సీ.పీ తో పాటు ఇతర అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు వారి వద్దకు వెళ్లి మెమోంటోలు, ప్రశంసా పత్రాలను బహూకరించి ప్రత్యేకంగా అభినందించారు. స్వయం సహాయక సంఘాలకు స్త్రీనిధి రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు ఆఫీసులో, జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

### - సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో...

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.






# ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

(మొదటి పేజీ తరువాయి)

పేదవారు చేసుకున్న దౌర్భాగ్యమని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. ముఖ్యంగా గుండెకు సంబంధించిన మిషన్ జిల్లా ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నప్పటికీ అది ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోకపోవడం దురదృష్టకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం మరియు జిల్లా అధికారులు నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రత్యేక శ్రద్ధ వహించి పేద ప్రజలకు సరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ హెల్త్ క్యాంప్ లో ఎంఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు జనరల్ మెడిసిన్ డాక్టర్ దొరబాబు , జనరల్ సర్జన్ డాక్టర్ వెంకటరమణ , న్యూరో సర్జన్ డాక్టర్ సర్వరాజ్ పాల్గొన్నట్లు బిజెపి యువ నాయకుడు బంటు ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో షుగర్ టెస్ట్ లు, బిపి టెస్టులతో పాటు అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

# ఫర్నిచర్ దించే క్రమంలో గురుకుల విద్యార్థిని దుర్మరణం...

(మొదటి పేజీ తరువాయి)

గాయపడింది. తలకు తీవ్ర గాయమవడంతోఆటోలో బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేశారు.బాన్సువాడ మండలం బోర్లం క్యాంప్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత మృతి తీవ్రంగా కలిచివేసిందని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల సిబ్బంది తమ సొంత పనులకు విద్యార్థులను వాడుకోవడం దారుణమని, పనివాళ్లలా మార్చి వాహనం నుంచి కుర్చీలు దించేటప్పుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని ట్విట్టర్, సోషల్ మీడియా ద్వారా ఆమె పేర్కొన్నారు . ఇన్చార్జి ప్రిన్సిపాల్ సునీత ఇంట్లో ఫంక్షన్ కి గురుకులం నుంచి తీసుకెళ్లిన కుర్చీలను విద్యార్థినుల చేత పనులు చేయించడంతోనే ఈ ప్రమాదంజరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సర్కారు నిర్లక్ష్యంతో మరో గురుకుల విద్యార్థిని ప్రాణాలు కోల్పోయిందని విమర్శించారు.ప్రభుత్వం వెంటనే విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని,బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బిడ్డను కోల్పోయిన సంగీత తల్లిదండ్రులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారు ఈ దుఃఖం నుంచి త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని కవిత తెలిపారు.

# విద్యార్థిని కుటుంబానికి రూ. 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి.

**సూర్య బాన్సువాడరూరల్.**



బోర్లం క్యాంప్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లో విద్యార్థిని సంగీత కుటుంబానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బాన్సువాడ బస్టాండ్ వద్ద బాన్సువాడ, బోధన్ రహదారిపై విద్యార్థి సంఘాలు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని కుటుంబానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థిని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాలని అన్నారు. గురుకులాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నల్లజరి బాలరాజు, టీ ఎస్ పీ జిల్లా అధ్యక్షుడు మావురం శ్రీకాంత్, టిఆర్ఎస్వి నాయకుడు సాయిబాబా, డీఎస్ఎఫ్ఐ జీవన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు జుబేర్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని జంగంపల్లి గ్రామ శివారులో 44వ జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సంబంధిత వ్యక్తి డివైడర్ దాటి రహదారిపైకి వస్తుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా, స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుని వివరాలు తెలియలేదని అతని చేతి పై దబ్బా అని ఇంగ్లీషులో రాసి ఉందని, మృతునికి సంబంధిత వ్యక్తులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

# కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీసులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి నియోజకవర్గ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి గారు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి



పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ ప్రియా, తాజా మాజీ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరి సుధాకర్, శంకర్రావు, తాటి ప్రసాద్, సాయిబాబా, సలీం, చాట్ల వంశీ, చేవెళ్ల రాజు, రంగ రమేష్ గౌడ్, మామిళ్ళ రమేష్, గడ్డం మీది మహేష్, నర్సుల మహేష్, మున్ను, ఉన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పలువురికి సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛందంగా సమాజ సేవలో పాల్గొని సమాజసేవ చేసే వారిని గుర్తించి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరుగుతుందని భాగం రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎర్రం చంద్ర శేఖర్, ఎర్రం విజయ్, డాక్టర్ వేద ప్రకాష్, పుట్ల అనిల్,వడ్ల బ్రహ్మం, రాజేశ్వరి, క్యాతం వెంకటలక్ష్మి, ఉడుత సంధ్య, రజిత,వీరిని సన్మానం చేయడం జరిగిందని రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి సబ్బానీ కృష్ణ హరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచాం శంకర్ ప్రధాన కార్యదర్శి సబ్బానీ కృష్ణ హరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి రాజు సైన్స్ టీచర్ సిద్దిరాంరెడ్డి ప్రోగ్రాం చైర్మన్ పూలబోయిన సత్యం ట్రెజరర్ వెంకట రమణ క్లబ్ ప్రతినిధులు దత్తాద్రి నవీన్ కుమార్ వెంకటేశం పబ్బ జగన్నాథం,మందుకి శ్రీశైలం కాశీనాథం, కాశీనాథ్ రావు, శేఖర్,బాలకిషన్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

**సూర్య కామారెడ్డి టౌన్**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవునిపల్లిలో ప్రధాన కూడాలిలో ముఖ్య చౌరస్తాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజల సమక్షంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు అందరూ కలిసికట్టుగా భారీ సంఖ్యలో హాజరై ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు , ఈ కార్యక్రమంలో ఉరుదొండ వనిత రవి , కాసర్ల గోదావరి స్వామి, మాజీ సర్పంచ్ వెంకటరావు మాజీ కౌన్సిలర్ కృష్ణాజి రావు , నీలం కళావతి రమేష్, కాసర్ల రవీందర్ , శశిధర్ రావు, రాజలింగం , శ్రీకాంత్, ఉపేందర్ , దేవునిపల్లి ప్రజలు అదేవిధంగా భగత్ సింగ్ నగర్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పండగలా గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.

## క్రెడా ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లాలోని ప్రముఖ స్థిరాస్తి వ్యాపార సంఘము అయిన టువంటి కామారెడ్డి రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ ఏజెంట్స్ అండ్ అసోసియేషన్ (క్రెడా) వ్యాపార సంస్థలలో ముఖ్యమైనటువంటిది,



క్రెడా అధ్యక్షుల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని సంఘ సభ్యులు అందరూ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గం మాజీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు గౌరవ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగంపేటలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నరేష్,తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. లింగంపేట్ గ్రామపంచాయతీలో సర్పంచ్ కొడ రవీందర్,ఐకెపిలో ఏపిఎం వినోద్, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై దీపక్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ నరేందర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి హిమబిందు,సబ్ స్టేషన్ లో ఏడి మల్లేష్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వహీద్ సిద్దిక్,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బుర్ర నారగౌడ్,భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్,బిఆర్ఎస్ పార్టీ కార్యలయం ముందర పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆవుల అశోక్ జెండాను ఎగురవేశారు. పొల్కంపేట్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దివిటి రమేష్,నల్లమడుగు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తహసీన్ షరీఫ్,శెట్పల్లి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అట్టెం శ్రీనివాస్,తోపాటు 48 పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచులు జెండాను ఎగురవేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో,కుల సంఘాలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## కొడుకు జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాలలో స్టేజి నిర్మాణం

**- రెండు లక్షలతో నిర్మించిన మాజీ ఎంపీపీ**
**- ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

కుమారుడు జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే స్టేజి నిర్మాణం చేపట్టి ఇచ్చాడు. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం కాచాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ తొగరి సుదర్శన్ తన కుమారుడు



రంజిత్ కుమార్ జ్ఞాపకార్థం విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా రెండు లక్షలతో స్టేజి నిర్మాణం చేపట్టి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ప్రారంభించారు. మాజీ ఎంపీపీ తొగరి (బైండ్ల) సుదర్శన్, విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్టేజి నిర్మాణం చేయించి ఇవ్వడం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు సుదర్శన్ ను అభినందించారు.

## యువతకు కబడ్డీ టీ షర్ట్ లు అందజేత

**సూర్య రెంజల్**

మండలంలోని మౌలాలి తాండ సర్పంచ్ జాదవ్ అశోక్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని యువతకు కబడ్డీ కిట్టును మరియు టీషర్టులను సోమవారం అందజేశారు. గ్రామీణ క్రీడల పాటు తోపాటు మండల స్థాయి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో తాండ యువకులు ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ, గ్రామానికి మంచి పేరు తీసుకు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిని, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ యువకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా లంచ్ బాక్స్ ల పంపిణీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ముత్యంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కామారెడ్డి యువజన విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రోజు జరిగిన కార్యక్రమంలో విద్యార్థులందరికీ లంచ్ బాక్స్ 1kg బిస్కెట్టు పాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఎర్రం ఈశ్వర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కౌడ ప్రవీణ్ కుమార్, కోశాధికారి దొంతి నిఖిల్ ముఖ్య సలహాదారులు ఎర్రం చరణ్ కుమార్ ఉపాధ్యక్షులు అమర్నాథ్, భానుతేజ, సంపత్, అనురాగ్, సంయుక్త కార్యదర్శులు అజయ్,అఖిల్, అన్వేష్, కార్యవర్గ సభ్యులు ప్రవీణ్, రాకేష్, అంకుష్, శివ, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్,భరత్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యాలయంలో సోమవారం రోజున ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యే క జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ చైర్మన్ మద్ది



చంద్రకాంత్ రెడ్డి జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి తో పాటు గ్రంథాలయ సిబ్బంది పాఠకులు ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**



77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ మీరా గంపగోవర్దన్ ఆధ్వర్యంలో స్థానిక 35 వ వార్డు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మునిరోద్దీన్ గారు ఈరోజు పార్టీ ఆఫీస్ వద్ద BRS పార్టీ లోనికి చేరడం జరిగింది. తద్వారా 35 వ వార్డు అభివృద్ధి కొరకు కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో 35 వ వార్డ్ BRS అభ్యర్థి పోలీస్ కృష్ణాజిరావు మరియు 12 వ వార్డు సీనియర్ BRS నాయకులు కాసర్ల స్వామి, 10 వ వార్డు BRS నాయకులు పెద్దోళ్ల శశిధర్ రావు, 34 వ వార్డు సీనియర్ నాయకులు నిట్టు నారాయణ రావు, కృష్ణ యాదవ్, నీలం రాజలింగం, నీలం దుర్గా ప్రసాద్,ద్యావరీ నరేష్, మీసాల సత్యం, ఇస్రోజీ వాడి బాలకిషన్, మీసాల నవీన్, విశాల్ కుమార్, భాను ప్రకాష్, అనుదీప్,వంగ సుజిత్ కుమార్, నవీన్, కిట్టు, శేఖర్, నరేష్,పాల్గొన్నారు.

## దోమకొండ కోటలో ఘనతంత్ర వేడుకలు

**సూర్య కామారెడ్డి**

77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐ.పీ.స్.గారి ఆదేశాలతో పోలీస్ కళాబృందంచే కార్యక్రమం దేశభక్తి గీతాలు స్వతంత్ర సమర



యోధుల త్యాగాలు వారినీ స్ఫూర్తిగా తీసుకోని చైతన్యంతో గొప్పగా చదివి ఉన్నత స్థాయికీ చేరాలనిపోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్. రామంచ తిరుపతి హెడ్ కానిస్టేబుల్ పిసి.సాయిలు.పాటలు ఆలపించనైనది, ఈ కార్యక్రమంలో దోమకొండ కోట యజమాని కామినేని అనిల్ మరియు ఇంచార్జి బాబ్జి గారు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

సూర్య కామారెడ్డి టౌన్

కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో, దేశభక్తి చాటుతూ ఘనంగా నిర్వహించబడ్డాయి. కళాశాల ప్రాంగణం జాతీయ సమైక్యతా నినాదాలతో మారుమోగింది.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కళాశాల శిఖరాగ్రాన మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. గగనతాన రెపరెపలాడుతున్న త్రివర్ణ పతాకానికి విద్యార్థులు, అధ్యాపకులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక,



ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించి మరో వసంతంలోకి అడుగుపెట్టడం గర్వకారణమని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ, విద్యార్థులు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఎన్ సి సి విద్యార్థులు ప్రదర్శించిన పెరేడ్ అందరినీ అలరించాయి. జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా సాగిన ఈ ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అందించే ప్రశంసా పత్రాన్ని ప్రతిష్ఠాత్మకమైన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం అధిపతి జి.మానస,పరిపాలన అధికారి జగన్మోహన్ ఎంపికై ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ పిల్లలకు ప్రత్యేక కంటి వైద్య పరీక్షలు

**- యువత పిల్లలు కళ్ళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి - సీనియర్ ఆప్తాల్మిక్ ఆఫీసర్ హరికిషన్ రావు**

సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిథి

పిల్లలు యువత కళ్ళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కల రక్షణ శరీరంలో అన్ని భాగాల కన్నా ముఖ్యమైనదని సీనియర్ ఆఫీసర్ బి హరికిషన్ రావు తెలిపారు.కామారెడ్డి కలెక్టరేట్ లో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రత్యేక అవార్డులు, ప్రశంస పత్రాలు పొందిన అనంతరం సీనియర్ కంటి వైద్యులు హరికిషన్ రావు విలేకరులతో మాట్లాడారు.హలో అవార్డులు పొందిన కంటి వైద్యులు కిషన్ రావును వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సిబ్బంది శాలువా కప్పి సన్మానించారు. తన పరిధిలోని గాంధారి సదాశివనగర్ ఎల్లారెడ్డి పిట్లం కమ్యూనిటీ హెల్త్



సెంటర్లలో కంటి పరిరక్షణకు ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన పరిషత్ విభాగంలో కంటి రక్షణకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పిల్లలు, వృద్ధులకు ప్రత్యేక వైద్య సౌకర్యాలు, పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. తన పరిధిలో గాంధారి సదాశివ నగర్ ఎల్లారెడ్డి పిట్లం కమ్యూనిటీ ప్రాథమిక హెల్త్ సెంటర్లు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 474 ఐ వో ఎల్ కల్ల వైద్య ప్రత్యేక సేవలు అందజేసినట్లు తెలిపారు. 377 కళ్లద్దాలను స్కూల్ పిల్లలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. యువత, స్కూల్ పిల్లలు, కళ్ళ రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మొబైల్ ఫోన్లు, యాప్, ఎలక్ట్రానిక్ స్క్రీన్, టీవీల ద్వారా కంటిచూపుకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని సూచించారు.పిల్లలు యువత ప్రతి వయస్సు వారు కలరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య రెంజల్



మండలంలో 77వ గణ తంత్ర దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహిం చారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రవణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చంద్రమోహన్, మండల పరిషత్ కార్యాల యం వద్ద ఎంపీడీవో కమలాకర్, సాటాపూర్ లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, చౌరస్తాలో 53 ఫీట్ల జెండాను సర్పంచ్ లచ్చవార్ సుహాసిని నితిన్, మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ మానస రాకేష్ రెడ్డి, ఆయా గ్రామాలలోని అంబేద్కర్, గాంధీ విగ్రహాల వద్ద సర్పంచులు మరియు పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యద ర్శులు, గ్రామాల ప్రధాన కూడలి వద్ద మరియు సంఘ భవనాల వద్ద మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువతులు, యువకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

సూర్య రెంజల్



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని స్వీకరించేందుకై భోజనం ప్లేట్లను అందజేసి నట్లు మాజీ సర్పంచ్ పాముల సాయిలు తెలిపారు. సోమవారం రెంజల్ మండ లంలోని బాగేపల్లి ప్రైమరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సుమారు 20 మందికి మాతృ దేవోభవ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు భో జనం చేసే ప్లేట్లను స్వచ్ఛం దంగా అందించినట్లు ఆయన తెలిపారు. పాఠశా లలో అభివృద్ధికి కొరకు మాతృదేవోభవ ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళ లా సహాయ సహకారాలు అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాతృదే వోభవ పౌండేషన్ సభ్యురాలు నీలిమ మరియు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మండల,స్కూల్ టాపర్లుగా నిలిస్తే ప్రోత్సాహక సహాయం అందజేత

సూర్య రెంజల్



పదవ తరగతి ఫలితాలలో మం డల మరియు స్కూల్ టాపర్లుగా నిలిచిన విద్యార్థు లకు ఆర్థిక సహా యం అందజే స్తానని వార్డ్ సభ్యుడు షబ్బీర్ హామీనిచ్చారు. సోమవారం మం డల కేంద్రంలోని పీఎం శ్రీ జడ్పిహెచ్ స్కూల్లో 77వ గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 12వ వార్డు సభ్యుడు, పూర్వ విద్యార్థి షబ్బీర్ పాల్గొని మాట్లాడుతూ... పదవ తరగతి పరీక్షల్లో పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరచిన ట్లయితే మండల టాపర్ కు 50,000 వేల రూపాయలను మరియు స్కూల్ టాపర్ కు 25 వేల రూపాయలను విద్యార్థులకు తన వంతు ప్రోత్సాహక బహుమతిని ఆర్థికంగా అందజేస్తానని వార్డ్ సభ్యుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సీనియర్ నేషనల్ టెక్నికల్ టీమ్ కోచ్ గా మీసాల ప్రశాంత్

సూర్య ఇందూర్




72వ సీనియర్ నేషనల్ ఉమెన్స్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 27 నుంచి 30వ తేదీ వరకు జరగనున్నాయి.కబడ్డీ నేషనల్ కబడ్డీ టీం కి టెక్నికల్ టీమ్ కోచ్ గా మీసాల ప్రశాంత్ నియమితులైనట్లు తెలంగాణ రాష్ట్ర కబడ్డీ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి నియామక పత్రం పంపినారు అన్ని జిల్లా యువజన క్రీడా అధికారి పవన్ కుమార్ తెలిపారు.జిల్లా యువజన క్రీడా కార్యాలయంలో అభినదించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షుడు అంద్యాల లింగయ్య కార్యదర్శి గంగాధర్,కార్యవర్గ సభ్యులు , వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు వ్యాయామ ఉపాధ్యాయులు,సీనియర్ క్రీడాకారులు ఉమెన్స్ నేషనల్ లెవెల్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా కోచ్ మీసాల ప్రశాంత్ కి అవకా శం రావడం నిజామాబాద్ జిల్లాకు గర్వకారణమటు అభినందనలు తెలిపారు..

## జిల్లాలో ఉత్తమ ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్

సూర్య కామారెడ్డి టౌన్



దోమకొండ ఎంపీడీవో గా పని చేస్తున్నటువంటి ప్రవీణ్ కుమార్ గారికి జిల్లాలో తన చేసిన సేవలను గుర్తించి జిల్లా యంత్రాంగం తనను జిల్లాలోని ఉత్తమ ఎంపీడీవో గా ఎంపిక చేయడం జరిగింది, ఈ సందర్భంగా 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ విక్టర్ ( ఇంచార్జ్ ) గౌరవించి ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ ఎంపీడీవో గా ఎన్నికైనందుకు తనను తోటి అధికారులు శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న నరేష్

సూర్య,లింగంపేట్



లింగంపేట్ ఎంపీడీవో నరేష్ కు సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్క రించుకొని జిల్లా ఇందిర గాంధీ స్టేడియంలో జెడ్పి సిఈఓ,చందర్ నాయక్, ఎస్పీ రాజేష్ చంద్ర,జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశంశ పత్రం అవార్డు అందుకు న్నారు.తన విధి నిర్వహణలను బాధ్యతయుతంగా చేస్తూ మండల ప్రగతికి కృషి చేస్తూ స్థానిక సంస్థల పాలనలో పల్లె ప్రగతి ప్రకృతి వనాల నిర్వహ ణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పాటు,మండల అభివృద్ధిలో భాగస్వాములై పనిచేశారు.రెండు సంవత్సరాలు సర్పంచులు లేకున్నా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు మౌలిక వసతులపై కార్యదర్శులకు సలహాలు సూచనలు ఇస్తూ ఎప్పటి కప్పుడు పల్లె ప్రగతిపై వారికి అండగా ఉంటూ సేవలందించారు. అకాల వర్షాలతో వరదలు వచ్చినప్పుడు ప్రజలను అప్రమత్తం చేసిన ఆయన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ ఎంపీడీవో గా అవార్డును అందజేశారు.ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు అందుకున్న నరేష్ ను తోటి ఉద్యోగులు, పలువురు అభినందించారు.

## నాగిరెడ్డిపేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

సూర్య, నాగిరెడ్డి పేట్



నాగిరెడ్డిపేట్ మండలంలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జి తహసిల్దార్ రాజేశ్వర్ ,మండల పరిషత్ కార్యాలయం వద్ద ఇంచార్జి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై భార్గవ్ గౌడ్, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సాయి కిరణ్,ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్? రాంప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు , సర్పంచ్ లు, ఆయా పార్టీల ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని మండల కేంద్రం సహా ఆయా గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జానకి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలకృష్ణ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఎస్సై రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రాజంపేట మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదుట డాక్టర్ పెద్ద సిద్ధ రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలోని శారదశి మంది పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పందరి ఆధ్వర్యంలో విద్యార్థుల



సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, పార్టీ కార్యాలయాల్లో కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతల స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బెస్త చంద్రశీలు కూడా జాతీయ జెండాను ఆవిష్కరించి దేశభక్తి ప్రసంగాలు చేశారు. కార్యక్రమాల్లో పాల్గొన్న వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పర్వదినంగా ఘనంగా జరుపుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగ మల్లికార్జున్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛలు కల్పించిందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశాభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికులు, యువత, పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, కామారెడ్డి



జిల్ల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, గోనె శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతం చేశారు. అలాగే, రోడ్డు భద్రత, ప్రయాణికుల సురక్ష, సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని విజయవంతంగా జరుపుకున్నారు.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**- అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబాలకు పరామర్శించిన 20,000 ఆర్థిక సాయం**

**-టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య కామారెడ్డి టౌన్**



ఇటీవలే రాజీవ్ నగర్ డబుల్ బెడ్రూంలో నివసిస్తున్న సావిత్రి, షేక్ ఫారూఖ్, ఇటీవలే ఇద్దరూ అనారోగ్యంతో మరణించడం జరిగింది స్థానిక నాయకుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి గారు వారి స్వగృహానికి వెళ్లి ధైర్యం చెప్పి ప్రగడ సానుభూతి తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించి, సావిత్రి కుటుంబానికి,15000, షేక్ ఫారుక్ కుటుంబానికి,5000 ఆర్థిక సహాయం అందజేసిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తాజా మాజీ కౌన్సిలర్లు, సలీం, జూలూరి సుధాకర్, పిడుగు సాయిబాబా,కాంగ్రెస్ అభ్యర్థి,మదినం బుషమ్మ దుర్గయ్య,నర్సుల మహేష్,బల్ల శ్రీనివాస్, పందు శ్రీకాంత్, మున్ను, శశి, విజయ్, యూత్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**- ఎస్సై మహేందర్**

**సూర్య,బీర్కూర్**



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని బీర్కూరు ఎస్సై మహేందర్ తెలిపారు. సోమవారం బీర్కూర్, బైరాపూర్ మూలమలుపు వద్ద వాహనాల తనిఖీలలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని,తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నుండి కాపాడుతాయని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించని వాహనదారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది లక్ష్మణ్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## డెస్క్ టేబుల్లను, కుర్చీలను అందజేసిన సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు

**సూర్య రెంజల్**



పాఠశాలలోని విద్యార్థులకు మౌలిక వసతులు ఉండాలని ఉద్దేశంతో సర్పంచ్ ఆవుల సవిత నరేష్ మరియు పాలకవర్గ సభ్యులు కలిసి డెస్క్ టేబుల్ లను, కుర్చీలను అందజేసినట్లు వారు తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం అని పురస్కరించుకొని మండలంలోని బాగేపల్లి ప్రైమరీ మరియు అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ మరియు పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సొంత నిధులతో సుమారు 25 వల రూపాయలతో విద్యార్థులకు ఉపయోగకరంగా ఆరు డెస్క్ టేబుల్ లను, 25 కుర్చీలను విద్యార్థులకు పలకలు, పుస్తకాలులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో భాగంగా పాఠశాల భాగ్యస్వామ్యం కావడంతో, పాఠశాలను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జ్యోతి, వార్డు సభ్యులు సాయిలు, లక్ష్మీ, నికిత, సుప్రియ, నిఖిల్,సందీప్, సాకేత్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్, పాముల సాయిలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్యాంక్ పై ఎగరని జాతీయ జెండా

**-బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం**

**సూర్య కామారెడ్డి,జిల్లా ప్రతినిధి**



జిల్లావ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం రెడ్డి పేట ఎస్బిఐ బ్యాంకు ఎదుట జాతీయ జెండా ఎగురవేయ లేదు. ఈ విషయంపై బ్యాంక్ అధికారుల నో అడగగా నిర్లక్ష్య సమాధానం చెప్పారని గ్రామ సర్పంచ్ రాజేందర్ అన్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బ్యాడ్మింటన్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం

**సూర్య కమ్మర్ పల్లి**



మండలంలోని హాసా కొత్తూర్ గ్రమంలో విజేత యువజన కళా సంఘం ఆధ్వర్యంలో 77 వ ఘనతంత్ర దినోత్సవం పురస్కరించుకొని బ్యాడ్మింటన్ టోర్నీ పోటీలు నిర్వహించడం జరిగింది. టోర్నీ విజేతలకు మొదటి బహుమతి దేవి అరుణ్, రెండవ బహుమతి యం.డి వాహిద్ ల కు కళా సంఘం అధ్యక్షుడు బద్దం రవి చేతుల మీదగా బహుమతులు ప్రదానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెడ్డు రాజన్న, రమేష్,నరేష్, రాజు,గణేష్, పురుషోత్తం,వినయ్, ప్రవీణ్,క్రిష్ణ, శ్రీకాంత్, లింగారెడ్డి,మల్లేష్ పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టిసి నిజామాబాద్ ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఇందూర్**



దేశ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని TGSRTC నిజామాబాద్ రీజియన్ కార్యాలయలో సోమవారం జరిగిన రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టిసీ నిజామాబాద్ రీజియన్ మేనేజర్ టి. జోస్నా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి.ఓ టి.పద్మజ సూపరింటెండెంట్, యం. ఆనంద్ బాబు అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రీజియన్ మేనేజర్ మాట్లాడుతూ,"రాజ్యాంగం కల్పించిన హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకొని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే టీజీఎస్ఆర్టిసీ ప్రధాన లక్ష్యం" అని అన్నారు.

## న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం

**సూర్య ఇందూర్:**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం రోజు న్యాయవాది పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నగరంలోని సరస్వతి నగర్ లో గల సంస్థ కార్యాలయం వద్ద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరిచి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న తరుణంలో రాజ్యాంగం కల్పించిన హక్కులను అవగాహనతో దేశ ప్రజలు సంక్షేమం కోసం యువత కృషి చేయాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు బండారి కృష్ణానంద్ సి సాయి రెడ్డి నరేధర్ రెడ్డి పిండం రాజు విగ్నేష్ ఉదయ్ కృష్ణ బిట్ల రవి నారాయణ దాస్ శ్రీధర్ బైరిగణేష్ చౌదరి సుభాష్ రెడ్డి డి సురేష్ నాగేష్ సుజిత్ సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో బిజెపి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య, నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మదుపు శ్రీనివాస్, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్వతంత్ర సమరయోధుల త్యాగాల వల్లే నేడు దేశం స్వేచ్ఛగా అభివృద్ధి పథంలో సాగుతోందని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బాలయ్య, మండల ఉపాధ్యక్షులు గోపాల్ రాజా గంగాధర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు దండురాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి రాజు, నాయకులు శెట్టి గారి అంజయ్య, సిద్ధిరాములు, నర్సింలు, దుర్గేశ్, విజయ్ గౌడ్, నాగరాజు గౌడ్, బూత్ అధ్యక్షులు రాజు, రాములు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఇందూర్:**
నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ జాతీయ జండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జర్నలిస్ట్ లకు క్రికెట్, క్యారం, చెస్, షటిల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. క్రికెట్ ఏ టీఎం విజేత జట్టుకు కు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచ రెడ్డి శ్రీకాంత్ చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. క్రికెట్ బీ టీం రన్నర్ జట్టుకు ప్రధాన కార్యదర్శి సుభాష్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. షటిల్, చెస్,



క్యారం పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులకు ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే సుభాష్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఈ సంవత్సరం కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అనునిత్యం వార్తలు సేకరించే విధులు నిర్వహిస్తూ ఉంటారు అందుకు కొద్దిపాటి ఉపశమనంగా జర్నలిస్టులకు క్రీడా పోటీలను నిర్వహించుకోవడం ఆనవాయితిగా వస్తుందన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, నగర జర్నలిస్టు, సబ్ ఎడిటర్లు, స్టాఫ్ రిపోర్టర్లు, ఎడిటర్లు, బ్యూరో చీఫ్ లు, సీనియర్ జర్నలిస్టులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరుగొండలో మిన్నంటిన గణతంత్ర వేడుకలు

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి - దేశభక్తితో ఉన్నత లక్ష్యాలను సాధించాలి**

**సూర్య రాజంపేట**
రాజంపేట:రాజంపేట మండల పరిధిలోని ఆరు గొండ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించరు. ఈ వేడుకలకు గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు..అనంతరం విద్యార్థులు ప్రదర్శి ంచిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సర్పంచ్ విక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే దేశభక్తిని అలవర్చుకోవాలి



అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి వ్యసనాల బారిన పడకుండా చదువుపై శ్రద్ధ వహించాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థి ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని చేరుకోవడానికి నిరంతరం శ్రమించాలని ఆయన ఆకాంక్షించా రు. అనంతరం,గణతంత్ర వేడుకల పురస్కరిం చుకుని పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీ యడా నికి ఇలాంటి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల రవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ సభ్యులు,గ్రామ వార్డు సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు రాజ్యాంగ విలువలు కాపాడుతూ పని చేయాలి!

**- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**
పోలీసులు రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాసేవలోని బద్ధతతో పనిచేయాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా



ఎస్పీయం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్ర మంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహ ంగా పాల్గొని దేశభక్తి భావాన్ని వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించు కుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తిం చాలని జిల్లా ఎస్పీ సూచించారు.

## మండలంలోని వాడవాడలో ఎగిరిన త్రివర్ణ పతాకం

**సూర్య బీబీపేట్**
మండల కేంద్రంలో సోమ వారం నాడు ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ంలోని అధికారులు, నాయకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాల



యాలు,జాతీయ జెండాను ఎగురవేశారు. గ్రామ పంచాయతీలలో ఆయా సర్పంచ్ లు లు గ్రామలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ గంగసాగర్, ఎంపీడీవో ఆఫీస్ లో పూర్ణచంద్రోదయ కుమార్, రక్షక భటుల నిలయం లో ఎస్ ఐ విజయ్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డిజిటల్ క్లాసుల కోసం 50 వేల విరాళం

**సూర్యలింగంపేట్**
లింగంపేట్ మండలంలోని ఎక్క పల్లి గ్రామంలో డిజిటల్ క్లాసులు ఏర్పాటు చేయాలని యువత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అఖిల్ కు 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.



సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రాథమీక పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో గ్రామానికి చెందిన యువత వెంకట్ గౌడ్, సాయిలు,చందర్, సత్తాగౌడ్,నాగరాజు,రవి,సంతోష్ లు డిజిటల్ క్లాసుల కోసం 50 వేల రూపాయలు విరాళంగా ఇచ్చి దాతలుగా నిలిచారు. గ్రామ ంలో ప్లాస్టిక్ ను నిషేధించాలని ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యా యులు విద్యార్థులకు తమ సొంత డబ్బులతో స్టీల్ బాటిల్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**- చైర్పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి**

**సూర్యఎల్లారెడ్డి**
ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి డైరెక్టర్లతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహి



ంచారు. పతాకావిష్కరణ అనంతరం, పాలువురు డైరెక్టర్లకు మెమొంటోల్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నలగడ్డ రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు డైరెక్టర్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శారదా శిశు మందిర్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య రాజంపేట**




రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ దుబ్బాని శ్రీకాంత్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు హాజరయ్యారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఒక విశేషం ఏమిటంటే, సర్పంచ్ తో పాటు ఐదుగురు వార్డు సభ్యులు ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేయ డం కావడం గర్వకారణంగా నిలిచింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు పండరినాథ్ ప్రసంగిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు ప్రభాకర్, సుస్మిత, నవ్య, స్వప్న, సమీర, రేణుక, సుమలత, సౌజన్య, అఖిల పాల్గొన్నారు..

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య బాల్కొండ**
77వ గణతంత్ర దినోత్సవం వేడు కలను జలల్ పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణంలో. గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్



మోహన్ రెడ్డి . ఉప సర్పంచ్ మూగ భోజన్న,వార్డ్ మెంబర్లు,గ్రామ పంచాయతీ సెక్రటరీ దేవేందర్ . కరోబార్ వేణుగోపాల్,గ్రామ పంచాయతీ సిబ్బంది. ఎంపిపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు. అభిమన్యు . కృపాని . మధు సార్ . అంగన్ వాడిటీచర్ లు.విద్యార్థిని విద్యార్థులు. గ్రామ (వీడీసీ) కమిటీ సభ్యులు. గ్రామ ప్రజలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిపి సిబ్బందికి ఘన సన్మానం

**సూర్యలింగంపేట్**
లింగంపేట్ మండలంలోని పోల్కం పేట్ గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ శాలువలతో ఘనంగా సత్కరిం చారు. సోమవారం గణతంత్ర



దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది కరోబర్ బాసు మోహన్, వాట ర్మెన్ పోకల నాగరాజు,పారిశుద్ధ్య కార్మికులు వదలపర్తి ఆనంది,శతలి నర్స య్య,శతలి బీమయ్యలు గ్రామంలో చేస్తున్న సేవలను గుర్తించి సన్మానిం చా రు.సర్పంచ్ పాలకవర్గ సభ్యులు వారి సేవలను కొనియాడా రు. ఈ కార్యక్ర మంలో పంచాయతీ కార్యదర్శి అశ్వక్,ఉపసర్పంచ్ లలిత విట్టల్, వార్డు మెంబర్లు శతలి సాయిలు,తలారి శ్రీనివాస్,బాసు చంద్రం,బాసు సాయిలు, కర్రే సామ్రాట్,గురుడు నరేష్ గౌడ్,బసని సుశీల తదితరులున్నారు.

## నిజాంసాగర్ కానిస్టేబుల్ కు ఉత్తమ అవార్డు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఏ. శ్యామ్ కు ఉత్తమ కానిస్టేబుల్ అవార్డు లభించింది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,, అదనపు కలెక్టర్ విక్టర్ ల చేతుల మీదుగా ఉత్తమ కానిస్టేబుల్ అవార్డును కానిస్టేబుల్ శ్యామ్ అందుకున్నారు. కానిస్టే బుల్ శ్యామ్ , మాఘమ అమావాస్య రోజున అచ్చంపేట శివారులోని నాగమడుగు లో పుణ్య స్నానాలు చేయడానికి వచ్చిన ఓ భక్తుడు స్నానం చేస్తూ నీటిలో మునిగి పోగా అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్యామ్ నీటిలో మునిగిన వ్యక్తిని నీటిలో దూకి కాపాడి ఒడ్డుకు చేర్చారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా అవార్డు గ్రహీత ఆర్డీవో, తాసిల్దార్, మున్సిపల్ కమిషనర్

**సూర్య ఎల్లారెడ్డి**







ఎల్లారెడ్డి ఆర్ డి ఓ పార్థసింహారెడ్డి ఎల్లారెడ్డి ఆర్డిఓ గా సక్రమంగా విధులు నిర్వహించి ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో సేవలు అందించినందుకు ప్రభుత్వం అభినందించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో అదనపు కలెక్టర్ చేతుల మీదుగా ఆర్డిఓ పార్థసింహారెడ్డికి తాసిల్దార్ ప్రేమ్ కుమార్ కు ఉత్తమ అధికారులుగా అభినందించి ప్రశంస పత్రం అందజేశారు. వారితో పాటు ఎల్లారెడ్డి మండలంలోని డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జి సరిత, మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ ఎల్లారెడ్డి మండలంలోని శివాపూర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి సుజాత మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అటెండర్ సునీత ఆర్డిఓ కార్యాలయంలో డాటా ఎంట్రీ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న ఇమ్రాన్ ఎల్లారెడ్డి మండలంలోని పలు శాఖలలో విధులు నిర్వహిస్తున్న పలు అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర , కలెక్టర్ జిల్లా ఇన్చార్జ్ నాయకుల చేతుల మీదుగా కామారెడ్డి జిల్లా కార్యాలయంలో ప్రశంస పత్రాలు పొందారు. ప్రజలకు సేవ చేసిన భాగ్యమే మాకు ఎంతో గొప్ప ఈ ప్రశంస పత్రం అని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న బాల్కొండ ఎస్ఐ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ ఎస్ఐ శైలేందర్ ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, సోమవారం నిజామాబాద్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సిపి సాయి చైతన్య పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాన్ని అందుకున్న మెండోరా ఎస్ఐ

**సూర్య బాల్కొండ /మెండోరా**



మెండోరా ఎస్ఐ సుహాసిని ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు, సోమవారం నిజామాబాద్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రశంసా పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో సిపి సాయి చైతన్య పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతులు అందజేసిన ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి

**- యూసీఏలో ఉంటూ గ్రామానికి సేవలే లక్ష్యం. - ఉమ్మన్నగారి ఆత్మానంద రెడ్డి.**

**- కుటుంబ సభ్యులకు గ్రామస్తులు అభినందన.**

**సూర్య నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డిపేట మండలం చిన్న ఆత్మకూరు గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతి ప్రదాన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి,పెద్దన్న కుటుంబ సభ్యులు గ్రామానికి చెందిన ఉమ్మన్నగారి ఆత్మానంద రెడ్డి యూసీఏ జీవనం కొనసాగిస్తున్నారు .తన కుమారుడు కార్తికేయ రెడ్డి పేరిట క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి ఉమ్మన్నగారి మనోహర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయాలని ఆయన కోరారు. సానుకూలంగా స్పందించిన మనోహర్ రెడ్డి క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గ్రామ గ్రామస్తులు.. మాట్లాడుతూ, యువత క్రీడల్లో రాణించడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. యూసీఏలో నివసిస్తూ కూడా స్వగ్రామ అభివృద్ధి, యువత ప్రోత్సాహమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న ఆత్మానంద రెడ్డి, కార్తికేయ రెడ్డి ల సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో కూడా గ్రామానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## ఉత్తమ ఎంపీడీఓగా అవార్డు అందుకున్న నరేష్

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ ఎంపీడీఓ నరేష్ కు సోమవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఇందిర గాంధీ స్టేడియంలో జెడ్పి సిఈఓ,చందర్ నాయక్,ఎస్పీ రాజేష్ చంద్ర,జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా ప్రశాంశ పత్రం అవార్డు అందుకున్నారు.తన విధి నిర్వహణలను బాధ్యతయుతంగా చేస్తూ మండల ప్రగతికి కృషి చేస్తూ స్థానిక సంస్థల పాలనలో పల్లె ప్రగతి ప్రకృతి వనాల నిర్వహణ,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పాటు,మండల అభివృద్ధిలో భాగస్వాములై పనిచేశారు.అకాల వర్షాలతో వరదలు వచ్చినప్పుడు ప్రజలను అప్రమత్తం చేసిన ఆయన సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు ఉత్తమ ఎంపీడీవోగా అవార్డును అందజేశారు.ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు అందుకున్న నరేష్ ను తోటి ఉద్యోగులు, పలువురు అభినందించారు.

## నసురులాబాద్‌లో 77 వ గణతత దినోతవ వేడుకలు

**సూర్య నసురులాబాద్**



నసులాబాద్ మడల కేదలో సోమవార 77 వ గణతత దినోతవ వేడుకలు ఘనగా నిరహిచారు. మడల కేదతోపాటు గామీణ పాతాలో విదారులు భారీ నిరాహార నిరహిచారు పభుత పైవేటు పాఠశాలల విదారుల చేతులో తివర పతాక ధరిచి ఊరేగిపుగా సాగారు. భారత్ మాతాకీ జై అటూ విదారులు చేసిన నినాదాలతో గామాలు మడల కేద మారుమోగి దేశభకిని చాటి చెపేలా విదారుల రాలీ చూసి గామసులు హర వక చేశారు. అనతర ఆయా పాఠశాల లలో విదారులకు బిసెటు మిఠాయిలు పచిపెటారు. ఈ జెడా ఆవిషరణలో ఉపాధాయులు అధికారులు తదితరులు పాలొనారు. తాసిలార్ కారాలయలో తాసిలార్ సువర, పోలీస్ కారాలయలో ఎసై రాఘవేదర్, ఐకెపి కారాలయలో ఏపీఎ పద, మడల విదా వనరుల కారాలయలో చదర్, ఎస్ ఆర్ ఎన్ కె కళాశాలలో పినిపాల్ ఇదూరు .గగాధర్, రైతు వేదిక కారాలయలో వవసాయ విసీర అధికారి గోపాల్, పభుత ఆరోగ సెటరో వైదురాలు, గామపచాయతీ ఆవరణలో గామ సరచ్ లక్ష్మి శకర్ నాయక్, సహకార సఘ ఆవరణలో కారదరి శీను, గణతత వేడుకలో జాతీయ జెడాను ఆవిషరిచారు.

## విద్యుత్ ఉద్యోగులకు బెస్ట్ ఎంప్లాయ్ ప్రశాంపత్రాలు

**సూర్య, లింగంపేట**



లింగంపేట్ విద్యుత్ ఉద్యోగులకు సోమవారం ఎస్ఈ రవీందర్ బెస్ట్ ఎంప్లాయ్ ప్రశంస పత్రాలను అందజేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిర గాంధీ స్టేడియంలో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని లింగంపేట్ సెక్షన్ విద్యుత్ ఉద్యోగులు వర్షాకాలంలో వరదలు వచ్చి చెరువులు కుంటలు తెగిపోయి విద్యుత్ స్తంభాలు పడిపోయి గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది.అట్టి వర్షం వరదల్లో విద్యుత్ ఉద్యోగులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వ్యవసాయ,గృహ లబ్ధిదారులకు అంధకారంలో ఉండకుండా విద్యుత్ సరఫరా చేసిన విద్యుత్ ఉద్యోగులైన సబ్ ఇంజనీర్ భాస్కర్,లైన్మెన్ లు రాజగౌడ్, మోతిలాల్,వహీద్, లక్ష్మినారాయణ,అసిస్టెంట్ లైన్మెన్ లు పోశెట్టి, అనిల కుమార్,మల్లయ్య,ఆదిరెడ్డి,ప్రసాద్ గౌడ్,లను ఆయన అభినందిస్తూ ప్రశంస పత్రాలు అందజేశారు.వీరితో పాటు డిఈ విజయసారథి, ఏడి చికోటి మల్లేష్,లకు ఉత్తమ ఉద్యోగులుగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా ప్రశాంశ పత్రాలు అందుకున్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా పతాకావిష్కరణ రెపరెపలాడింది. ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ పతాకావిష్కరణ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ప్రేమ్ కుమార్ పథకావిష్కరణ చేశారు. ఎల్లారెడ్డి డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి పతాకావిష్కరణ చేశారు. ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి పతాకావిష్కరణ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించి స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన వీరుల గురించి పలు సందేశాలు ఉపన్యాసాలు తెలియపరిచారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

**- వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ అంజయ్య**

**సూర్య నిజాంసాగర్**



పాఠశాల దశలోనే ప్రతి విద్యార్థిలో దేశభక్తిని పెంపొందించాలని వడ్డేపల్లి గ్రామ సర్పంచ్ బొజ్జ అంజయ్య అన్నారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వడ్డేపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జెండావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ఆయన ప్రధానం చేశారు. పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థుల్లో స్వాతంత్ర దినోత్సవం గురించి, గణతంత్ర దినోత్సవం గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. ప్రతి విద్యార్థిలో చదువుతో పాటు మంచి క్రమశిక్షణను నేర్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతు, గ్రామ ఉపసర్పంచ్ పొట్టోళ్ళ పోచయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్, జిపిఓ అంజయ్య, ఉపాధ్యాయ బృందం, వార్డు మెంబర్లు, విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారం..

**సూర్య-నవీపేట్**



గత సంవత్సరం 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా సోమవారం నగదు పురస్కారాన్ని అందజేశారు. కమలాపూర్ గ్రామానికి చెందిన వేమూరి గాంధీ దాస్ ప్రతి సంవత్సరం లాగే పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు 5 వేల రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని అందజే శారు. అలాగే తేజస్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ సిహెచ్ సతీష్ రావు గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యా ర్థుల బహుమతుల కొరకు 10 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు గంగామణి మాట్లాడుతూ. ముందుగా నగదు పురస్కారం అందజేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపేందుకు ప్రతి ఏటా నగదు పురస్కారం అందించడం అభినందనీయమని అన్నారు. రాబోయే వార్షిక పరీక్షలలో పదవ తరగతి విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. దాతలు మాట్లాడుతూ. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని తెలిపారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించాలని, అధిక మార్కులు సాధిస్తే మళ్లీ ఈ సంవత్సరం లాగే నగదు పురస్కారం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షులు పెద్దోళ్ళ భూమయ్య. ఉప సర్పంచ్ నవీన్ రాజ్, పిల్లి శ్రీకాంత్, రామకృష్ణ, పంచాయతీ కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

**సూర్య,బీర్కూర్.**



బీర్కూర్ మండల కేంద్రంలో 77 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీర్కూర్ మండల వ్యాప్తంగా మువ్వనేల జెండా రెపరెపలాడింది. తాహసిల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ పాఠశాల, మండల పరిషత్,గ్రామ పంచాయతీ లో సవాయిసింగ్, వెంకన్న,శ్రీనిధి, ధర్మతేజ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించి రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులను వారు తెలియజేశారు అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఎంఇఓ వెంకన్న బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతి వెనుక బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## - గురుకుల పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ.

**సూర్య బాన్సువాడరూరల్.**

బాన్సువాడ మండలంలోని బోర్లం ఎస్సీ గురుకుల పాఠ శాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీతమృతియాదృచ్ఛిక ఘటన కాదని,ఇది అధికారుల నిర్లక్ష్యం, అహంకారం, అక్రమాల ఫలిత మని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారా యణ ఆరోపించారు.ఈ ఘటనకు ప్రత్యక్షంగా,పరోక్షంగా బాధ్యులైన వారిని కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన మండి పడ్డారు.సోమవారం గురుకుల పాఠ శాల గేటు ముందు విద్యార్థుల తల్లి దండ్రులతో కలిసి బీజేపీ నేతలు, కార్యకర్తలు బైఠాయించి ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉధృత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా యెండలలక్ష్మీనారాయణమాట్లాడుతూ ప్రిన్సిపాల్ తన వ్యక్తిగత ప్రయో జనాల కోసం పాఠశాల కు చెందిన ఫర్నిచర్‌ను అక్రమంగా తరలించా రని,రాత్రి వేళ విద్యార్థులచేతే కుర్చీలు దిగుమతి చేయించడమే ఈ విషాద ఘటనకు కారణమని ఆరోపించారు.చిన్నారుల ప్రాణాల తో చెలగాటం



ఆడిన ఈ వ్యవహారం లో ప్రభుత్వ శాఖలు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరించడం దుర్మార్గపు పాలనకు నిదర్శనమని దుయ్య బట్టారు.ఆటో నుంచి విద్యార్థినులు దూకుతున్న దృశ్యాలు బయ ట పడి నా ఇప్పటివరకు బాధ్యులపై కఠిన చర్య లు ఎందుకులేవని ప్రశ్నించారు.దోషులను కాపా డేందుకే దర్యా ప్తును నీరుగారు స్తున్నారాఅధికార పార్టీ నేతల ఒత్తిడితోనే పోలీసులు మౌనంగా ఉన్నారా అంటూ ప్రభు త్వాన్ని నిలదీశారు. ప్రిన్సి పాల్‌ను వెం టనే ఉద్యోగం నుంచి తొలగించి,ఈ ఘటనపై సీబీఐ లేదా న్యాయ విచారణకు ఆదే శించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబాని కి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడంతో పాటు,ఒక ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. విద్యార్థిని మృతికి బాధ్యులైన వారిని ఉద్యోగాలనుంచి తొలగించ కపోతే,గురుకుల పాఠశాలల విద్యార్థుల భద్రత కోసం బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఘటనకు నిరసనగా బాన్సువాడ పట్టణంలో అఖిలపక్ష నాయకులతో కలిసి సుమారు గంట పాటుధర్నానిర్వహించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ కార్యకర్తలు,విద్యార్థుల తల్లి దండ్రులను పోలీసు లు బలవంతం గా అరెస్టు చేసి బాన్సువాడ పోలీస్ స్టేషన్‌కు తరలించడం పాలనా దమ న కాండకు నిదర్శనమని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ధర్నా కార్య క్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్య దర్శి శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ పట్ట ణ అధ్యక్షులు కోణాల గంగారెడ్డి, నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు హన్మండ్లు యాద వ్,నాయకులుకొండనిగంగారాం,భూమేష్,పలువుర కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

### 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా

## యువజన క్రీడల ఆపరేటర్ రాజేందర్‌కు ప్రశంసా పత్రం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా యువజన క్రీడల విభాగంలో ఆపరేటర్‌గా పనిచే స్తున్న రాజేందర్‌కు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా పరిపాలన నుంచి ప్రత్యేక గౌరవం లభించింది. జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ చేతుల మీదుగా రాజేందర్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. యువజనులు, క్రీడల అభివృద్ధి దిశగా రాజేందర్ అందిస్తున్న నిరంతర సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పేర్కొన్నారు. యువజన క్రీడల విభాగంలో రాజేందర్ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తూ, క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటున్నారని ప్రశంసించారు. ఇలాంటి ఉద్యోగులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని తెలిపారు.ప్రశంసా పత్రం అందుకున్న రాజేందర్ ఆనందం వ్యక్తం చేస్తూ, ఈ గౌరవం తనకు మరింత బాధ్యతను పెంచిందని అన్నారు. భవిష్యత్తులో కూడా యువజన, క్రీడల రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సహచర ఉద్యోగులు పాల్గొని రాజేందర్‌ను అభినందించారు..

## భూధాతకు ఘనంగా సన్మానం

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



కేజీబీవీ భవన నిర్మాణం కోసం ముప్కాల్ వాస్తవ్యులు టి.సాయన్న తన సొంత వ్యవసాయ భూమి (రెండున్నర ఎకరాల) స్థలాన్ని విరాళంగా అందజే యడంతో రిపబ్లిక్ డే సందర్భంగా కేజీబీవీ పాఠశాలలో భూదాత ను అధికారులు, గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కె.కిరణ్ పాల్, ఏఎస్సై తొగర్ల సురేష్, జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్, లయన్స్ క్లబ్ సభ్యులు స్టూడియో శ్రీను, చాకు లింగం, రాంరాజ్, గద్దల గంగారాం, విక్రమ్, శివ శంకర్, ముస్కు రాజేశ్వర్, పోశెట్టి, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ వినోద, ముప్కాల్, కొత్తపల్లి సర్పంచులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఉమ్మడి బాల్కొండ మండల ఆదివాసీ నాయకపోడ్ సంఘ ఎన్నికలు

**సూర్య బాల్కొండ / ముప్కాల్**



ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా ఆదివాసీ నాయకపోడ్ సేవ సంఘ ప్రధానకార్యదర్శి పుట్ట శివశంకర్ గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మూడు మండలాల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవ సంఘ అధ్యక్షులు గాండ్ల రాంచందర్, గౌరవ అధ్యక్షులు బండారి భోజన్న,పాల్గొని జిల్లాలో ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో సేవ సంఘ బాధ్యులు జోశి రాజేశ్వర్ సానం పవన్ ధాత్రి అంజయ్య మూధ అశోక్ సతీష్ రాజేశ్వర్ ఉద్యోగ సంఘ అధ్యక్షులు పుట్ట రాజేశ్వర్ కొండ్రు నవీన్ మరియు గ్రామాల కుల పెద్దలు పాల్గొన్నారు,ముప్కాల్ మండల అధ్యక్షులు గా కంచు శ్రావణ్ కుమార్ ప్రధానకార్యదర్శిగా జోషి శేఖర్ ఉపాధ్యక్షులుగా చింతకింది నర్సయ్య బాల్కొండ మండల అధ్యక్షులుగా కాల మోహన్ మెండోరా మండల అధ్యక్షులుగా దేశు గంగాధర్ ఎన్నికయ్యారు.

## మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

### - మాగి సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్

**సూర్య నిజాంసాగర్**



మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాగి గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాగి గ్రామంలో మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశంలో కుల మతాలకు అతీతంగా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని, పంద్రాగస్టు న స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ గుర్రపు వెంకటేశం, ఉప సర్పంచ్ పందరి, లతోపాటు వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో గ్లాసుల పంపిణీ

**సూర్య జీర్కూర్**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యములో విద్యార్థులకు గ్లాసుల పంపిణీ చేశారు.77 గణతంత్ర దినోత్సవం సందర్భముగా 160 గ్లాసులను సుమారు 7000 రూపాయలతో లయన్స్ క్లబ్ సభ్యుడు రషీద్ సహకారంతో సర్పంచ్ మనవ్వ గంగొండ చేతుల మీదుగా విద్యార్థులకు అందచేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సీతాలే రమేష్ మాట్లాడుతూ భారతదేశములో పుట్టిన ప్రతి ఒక్కరు గర్వపడాలని రాబోయే రోజుల్లో దేశసేవకై విద్యార్థులు పాటు పడాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లత , ఉపసర్పంచ్ అట్కరి రాజు, లయన్స్ ట్రెజరర్ గాలయ్య, జోన్ చైర్మన్ సంతోష్,లయన్స్ సభ్యులు కిషోర్, కార్తిక్, ఉపాధ్యాయులు శ్రీధర్, నాగరాజు గ్రామస్థులు శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రం తోపాటు వివిధ గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన వేడుకలలో తాహసిల్దార్ వెంకటరమణ, ఎస్సై శ్రీకాంత్, ఎంపీడీవో నాగనాథ్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రేఖ జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తాహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం స్వాతంత్య్రం తర్వాత 26 నవంబర్, 1949న ఆమోదించబడి, 26 జనవరి, 1950 నుంచి అమల్లోకి వచ్చిందని, అప్పటినుంచి భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. ఆ చారిత్రాత్మక క్షణం నుంచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గ నిర్దేశం చేస్తుందని తెలిపారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో దేశం నడుస్తుందని అన్నారు. ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు పాల్గొన్నారు.

## TNGOs కార్యాలయ అవరణలో గణతంత్ర వేడుకలు

**సూర్య మోపాల్**



TNGOs నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనతంత్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని TNGOs భవన్ అవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, TNGOs ల జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించాడు. అనంతరం సుమన్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగులకు, జిల్లా ప్రజలందరికి ఘనతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో అంకిత భావనతో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు చేర్చడంలో ఉద్యోగులే కీలకమన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత సైతం ప్రభుత్వం పై ఉందన్నారు.

## విద్యార్థిని సంగీత మృతి ఘటనపై ఎమ్మెల్యే సంతాపం

### - కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ మండలం బోర్లం క్యాంపు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారి పడి మృతి చెందిన ఘటనపై ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సంతాపం ప్రకటించారు. ఈ దుర్ఘటన పట్ల రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సంతాపం తెలియజేశారు. విద్యార్థిని మృతికి సంతాపంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోచారం శ్రీనివాసరెడ్డి, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. రెసిడెన్షియల్ స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లలో భాగంగా జరుగుతున్న కార్యక్రమాల సమయంలో ఆటో నుంచి ప్రమాదవశాత్తు జారి పడిన సంగీతకు తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటనను పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా, విద్యార్థిని కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే ఈ మొత్తం కుటుంబానికి అందజేస్తామని తెలిపారు.

## భారత రాజ్యాంగం గొప్పది - నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

### - నిజామాబాద్ రూరల్ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం చాలా గొప్పదని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ లో గల నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది మహానుభావుల త్యాగాల వల్ల స్వాతంత్రం వచ్చిందని, స్వాతంత్రం వచ్చిన తర్వాత మన దేశాన్ని ఇలా పరిపాలించుకోవాలో అన్న నేపథ్యంలో మన భారతదేశానికి రాజ్యాంగం కావాలని , భారతదేశానికి రాజ్యాంగం రచించుకోవడం జరిగిందని. దీనికి చైర్మన్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వ్యవహరించి, మన దేశానికి సమాన హక్కులు సమాన అవకాశాలు, సమాన అభివృద్ధిని చేసుకోవడానికి పెద్ద రాజ్యాంగాన్ని రచించడం జరిగిందని అన్నారు. ఈరోజు రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు అని అన్నారు. స్వాతంత్ర సమరయోధులు మహాత్మా గాంధీ, నెహ్రూ, వంటి నాయకులు ఎన్నోసార్లు జైల్లోకి వెళ్లారని, దేశాన్ని కాపాడుకున్నారని అన్నారు. ప్రస్తుతం మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తెచ్చి, భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు. దేశంలో ఎక్కలేని సంక్షేమ పథకాలు మా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ రూరల్ ప్రజలకు జిల్లా ప్రజలకు, దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్, జిల్లా ఫిషర్మిష్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మునిపల్లి సాయరెడ్డి, బాగారెడ్డి, అమృత పూర్ గంగాధర్, పోలసాని శ్రీనివాస్, రాంచందర్ గౌడ్, ఉమ్మాజీ నరేష్,. చంద్ర శేఖర్ రెడ్డి, జనార్దన్, తరుణ్, శేఖర్ రెడ్డి, అశోక్, అనిల్ రెడ్డి, ఆకాష్ రెడ్డి,. హన్మాండ్లు, రమేష్ రెడ్డి , వెంకట్ రెడ్డి, నవీన్, రఘు, వినోద్. కుమార్, సంజీవ్ రెడ్డి, మహేందర్, మధు గౌడ్, వేణు గౌడ్, మల్లారం రమేష్ , శిరీష, ప్రవళిక కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు,పాల్గొన్నారు,.

## మండలంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**సూర్య- బిక్కనూర్**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో సునీత దేవి, పోలీస్ స్టేషన్ లో సీఐ సంపత్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యురాలు దివ్య, మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం ఈ ఓ రాజగంగారెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏ.ఈ సంకీర్త్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, బిక్కనూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ రేఖ సుదర్శన్, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వద్ద ఆయా గ్రామాల సర్పంచులు, యువజన సంఘాల నాయకులు, ఆయా పార్టీల కార్యాలయాల వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. మహనీయుల వేషధారణతో విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు.

## అసమానతలు లేని బహుజన భారత నిర్మాణానికి ఉద్యమించాలి

**- దండి వెంకట్**

**సూర్య ఇందూర్:** 77వ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తితో అసమానతలు లేని బహుజన భారత నిర్మాణానికి ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ పిలుపునిచ్చారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి అనంతరం దండి వెంకట్ మాట్లాడుతూ అసమానతలు లేని భారతదేశం నిర్మాణం కోసం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి 77వ గణతంత్ర సంవత్సరాలు పూర్తి కావస్తున్న స్వాతంత్ర్య సమర యోధులు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల అమరత్వం యొక్క లక్ష్యం ఇంకా నెరవేరలేదని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర బిఎల్ పి అధ్యక్షులు దండి వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు. మూడు సార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య ఆర్థిక, రాజకీయ, సామాజిక, విధానాల ఫలితంగా దేశంలో అతి కొద్దిమంది సంపన్నుల భారతం ఒక వైపు కోట్లాదిమంది సంపద సృష్టికర్తల భారతం మరోవైపు నిర్మాణం ద్వారా రెండు భారత్ ల నిర్మాణం జరుగుతోంది ఆందోళన వ్యక్తం చేశారు. అసమానతలు లేని బహుజన శ్రామిక వర్గ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యాటల అనిల్ కుమార్, బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు ఆర్. నర్సింహులు,ముద్దంగుల గిరి బిఎల్ టీయూ జిల్లా నాయకులు విశ్వనాథ, బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా నాయకురాలు రాధా,నగర నాయకులు శంకర్, నవీన్, అజీజ్, ఆఫీస్ కార్యదర్శి శిల్పా రాణి, పద్మిని వాగ్మారే బహుజన లెఫ్ట్ పార్టీ, బిఎల్ టీయూ కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



జుక్కల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా జుక్కల్ ఎమ్మెల్యే క్యాం కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా గ్రామాల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ కార్యాలయాల వద్ద అధికారులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీల కార్యాలయాల వద్ద నూతనంగా ఎంపికైన గ్రామాల సర్పంచులు జెండాలను ఎగురవేశారు. నిజాంసాగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సాయి భుజంగరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శివ కృష్ణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాయిలు, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం ప్రసన్నా రాణి, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ తిరుపతిరెడ్డి, లతోపాటు అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సూర్య ఇందూర్:** తెలంగాణ విశ్వవిద్యాలయంలో 77వ స్వాతంత్ర గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్. టి. యాదగిరిరావు, రిజి స్ట్రా ర్. ప్రొఫెసర్ ఎం యాదగిరి తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చిరస్మరణీయులని కొనియాడారు. భారత రాజ్యాంగం కేవలం ఒక లిఖిత గ్రంథశీ కాదని, ఇది స్వేచ్ఛ స్వాతంత్రం,న్యాయ పరిరక్షణ కొరకు పనిచేసే ఒక వ్యవస్థ అని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వివిధ దేశాల నుండి స్వీకరించబడిన రాజ్యాంగ సూత్రాలను భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కుల మత జాతి రహిత ప్రయోజనాల కొరకు తీర్చిదిద్దబడిందని ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ నొక్కి చెప్పారు. భారతదేశం విభిన్న సంస్కృతుల, జాతుల, మతాల సమ్మేళనశీ అయినప్పటికీ ప్రపంచానికి లౌకికవాదాన్ని చాటి చెప్పుతూ మార్గదర్శిగా నిలబడిందని ఉద్ఘాటించారు. భారతదేశీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొం టూ మన ప్రధాని ఈ నరేంద్ర మోడీ నాయకత్వం లో వ్యవసాయ మరియు పారిశ్రామిక రంగాలతో పాటు బీదరికాన్ని అధిగ మించడంలో ముందంజలో ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా భరతజాతి కార్మికులకు, కర్షకులకు, శాస్త్రవేత్తలకు,సైనికులకు ఎశీతగానో రుణపడి ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి రాంబాబు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ లక్ష్మణ చక్రవర్తి, యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య హారతి,ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య సంపత్ కుమార్, యుజిసి సెల్ డైరెక్టర్ ఆచార్య ఆంజనేయులు, యూనివర్సిటీ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ ఆచార్య రవీందర్ రెడ్డి, స్పోర్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బాలకిషన్ మరియు ఆచార్య పి కనకయ్య డాక్టర్ నందిని డాక్టర్ భ్రమరాంబిక డాక్టర్ నీలిమ ,వివిధ విభాగాల అ ధ్యాపకులు ,బోధనేతర సిబ్బంది ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యక్షుడిగా కునే జితేందర్ ఎన్నిక

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండల పీఎంపీ,ఆర్ఎంపీ వైద్యుల కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా కునే జితేందర్,ఉపాధ్యక్షులుగా గంగారపు గంగాధర్, మంజుల కార్యదర్శిగా కునే రమేష్, సంయుక్త కార్యదర్శిగా మగ్గిడిరాజేందర్, కోశాధికారిగా కూనే దీన ,వెంకటేష్, గౌరవాధ్యక్షులుగా సొప్పరీ యాదగిరి, హనుమండ్లు,సలహాదారులుగా రెహమాన్ ,ధర్మపురి నానాజీ ,రేగుల గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కునే జితేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం విశ్వాసం ఉంచి అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క ఆర్.ఎం.పి, పి.ఎం.పి సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండలంలో ఆర్ఎంపి పిఎంపి అభివృద్ధికి కృషి చేస్తానని వారికి ఎటువంటి ఆపదలు వచ్చినా 24 గంటలు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఆర్ఎంపీపీ, ఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### - జెండా ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్.

**సూర్య, నాగిరెడ్డి పేట్,** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, శ్రీధర్ గౌడ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 26 నవంబర్, 1949న ఆమోదించబడి, 26 జనవరి, 1950 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలిచిందన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ




విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అనంతరం గోపాల్ పెట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అమృతారావు ను రామచంద్ర రెడ్డి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ రాగూర్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య, మండల మైనార్టీ అధ్యక్షులు ఇమామ్, గోపాల్ పెట్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, చినూర్ గ్రామ అధ్యక్షుడు వెంకయ్య, లింగంపల్లి గ్రామ అధ్యక్షుడు గణేష్, నాగిరెడ్డిపేట్ గ్రామ మైనారిటీ అధ్యక్షుడు షకీల్, కాంగ్రెస్ నాయకులు, కిష్టపర్, సాయ గౌడ్, సంజీవులు, ఫారుక్,అమృతారావు, హనుమాన్లు, కలీం, తదితరులు పాల్గొన్నారు.